# వవ్వేరులో దారుణ హత్య - అత్తను హతమార్చిన అల్లుడు



**బుచ్చి జనవరి 18 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని వవ్వేరులో అత్తను అల్లుడు దారుణంగా హత్య చేసిన సంఘటన చోటు చేసుకుంది. సంఘటనాస్థలాన్ని డిఎస్‌పి, సిఐ, ఎస్ఐ పరిశీలించారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి. తాగుడుకు బానిసైన అల్లుడు పిల్లనిచ్చిన అత్తను బంగారంకోసం దారుణంగా హత్య చేశారు. హత్యకు గురైన వృద్ధురాలు గద్దె సుబ్బమ్మ తన కుమార్తెను కలిగిరి మండలంలోని కాకుటూరు పంచాయితీ పరిధిలో ఉన్న జగ్రావారిపాలెంలో గుంటపల్లి నారాయణకు వచ్చి వివాహం చేసింది. వివాహం అయిప్పటి నుండి నారాయణ మద్యానికి బానిసయ్యాడు. నారాయణ మద్యం సేవించి అత్త సుబ్బమ్మను, బార్య కొండమ్మను వేదిస్తుండేవాడు. గత నాలుగు సంవత్సరాల క్రితం వారు బిడ్డలతో సహా వవ్వేరు గ్రామానికి వచ్చా అక్కడ నివాసం ఉంటున్నారు. అఖస్మిత్తుగా నారాయణ తాగి వచ్చి అత్తతో గొడవపడ్డాడు. జల్సాలకు అలవాటు పడ్డ నారాయణ అత్త సుబ్బమ్మ మెడలో ఉన్న బంగారాన్ని లాక్కుంటుడంతో ఆమె కేకలు వేయగా ఆమెను రోకలితో తలపై కొట్టాడు. దీంతో సుబ్బమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. నారాయణ అక్కడి నుండి నగలతో పరారయ్యాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో విషయం తెలిసిన వెంటనే ఎస్ఐ వీరప్రతాప్ సంఘటనాస్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్రస్థాయిలో జిల్లాకు మరింత పేరు తేవాలి



**కోవూరు, జనవరి 18ప్రభాతవార్త :** 70వ అంతర్‌జిల్లాల పురుషులు, మహిళల కబడ్డీ పోటీల్లో పాల్గొనే నెల్లూరు జిల్లా క్రీడాకారులు జిల్లా కీర్తి ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేసేలా ప్రత్యేక దష్టి సారించాలని నెల్లూరు జిల్లా కబడ్డీ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డి. నిరంజన్‌బాబురెడ్డి సూచించారు. కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో బుధావారం నెల్లూరు జిల్లా స్త్రీ, పురుషుల కబడ్డీ జట్ల ఎంపిక కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఇప్పటికే నెల్లూరు జిల్లాకు క్రీడల పట్ల రాష్ట్ర స్థాయిలో మంచిపేరు ఉందన్నారు. దానిని నిలబెట్టేలా ఎంపికైన క్రీడాకారులు దృష్టి పెట్టాలన్నారు. కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు క్రమశిక్షణతో కృషి చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పట్టుదలతో జిల్లా జట్టుకు ఎంపికయ్యేలా చొరవ తీసుకోవాలన్నారు. రాపూరు ఎంపీడీవో ఆమోస్‌బాబు మాట్లాడుతూ క్రీడా ప్రాంగణం తల్లి లాంటిదని, నిజాయితీతో ఆడి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి టి. లవకుమార్, ఉపాధ్యక్షుడు టి. డేవిడ్ జాన్సన్, లక్ష్మీకాంతం, సంయుక్త కార్యదర్శి విజయానంద్, న్యాయవాది ప్రసాద్; రాజా, బాబు, కె. యానాది, ఈసీ సభ్యులు సింహాద్రి, తదితరులు ఉన్నారు.

# ప్రపంచ వ్యాప్తంగా దైవాంశ సంభూతుడు ఎన్టీఆర్‌ని స్మరించుకుంటున్నారు



**కావలి, జనవరి 18 ప్రభాతవార్త** దైవాంశ సంభూతుడు, ప్రముఖ నటుడు, టిడిపి వ్యవస్థాపకులు, రాజకీయాల్లో విప్లవాత్మకాలు తీసుకొచ్చిన దురంధరుడు స్వర్గీయ నందమూరి తారక రామారావును ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రజలు స్మరించుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తెలిపారు. టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో కావలి మున్సిపాల్టీ పరిధిలోని 1వ వార్డులో 'ఇంటింటికి టిడిపి' అనే కార్యక్రమాన్ని బుధవారం బీద రవిచంద్ర ప్రారంభించారు. మద్దూరుపాడులోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు, నిర్వాహకులు బీద రవిచంద్రకు, మాలేపాటికి స్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు. ఆలయ అర్చకులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బీద రవిచంద్ర మాట్లాడారు. సినీ రంగంలో దైవాంశ సంభూతుడుగా ప్రపంచ వ్యాప్తంగా ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం జరిగిందన్నారు. 'సమాజమే దేవాలయం...ప్రజలే దేవుళ్లు' అన్న నినాదంతో నందమూరి తారక రామారావు 1982 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీని ఆవిర్భవింపజేసి ప్రపంచ రాజకీయాల్లోనే విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. పీడిత, తాడిత, తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం పార్టీని ఏర్పాటు చేశారన్నారు. సామాన్యుడిని సైతం అందలం ఎక్కించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో స్వేచ్ఛా పాలన కల్పించిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. పార్టీ ఆవిర్భవించి నేటికి 42 సంవత్సరాలైందన్నారు.

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వేచ్ఛ మంటకలిసింది...** ఆనాటి పరిస్థితులు, ఈనాటి రాజకీయ పరిస్థితులు పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ నాలుగేళ్ల ప్రభుత్వ పాలనలో ప్రజా స్వేచ్ఛకు పాతర పడిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తనదైన శైలిలో విమర్శించారు. ప్రశ్నిస్తే దాడులు, కేసులతో రాష్ట్రం అతలాకుతలమౌతుందన్నారు. ఈ రాష్ట్రంలో ఏ వర్గాలకు స్వేచ్ఛ లేదన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందుల్లో వున్నారన్నారు. ఈ రాష్ట్ర ప్రజలు ఆలోచించాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు.

**తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించాలి...** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నెలకొని వున్న పరిస్థితులపై ప్రజలు రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించి, నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాల్సిన అవసరం ఎంతైనా వుందని బీద రవిచంద్ర తెలిపారు. ఈ రాష్ట్రంలో సాగుతున్న అరాచక పాలనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 'బాదుడే..బాదుడు, ఇదేమి ఖర్మ ఈ రాష్ట్రానికి' అన్న కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజల అనూహ్య స్పందన లభించిందన్నారు. ఇటువంటి పరిస్థితులలో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో ఇంటింటికి టిడిపి కార్యక్రమం ద్వారా టిడిపి పాలనలో జరిగిన అభివృద్ధి, వైసిపి పాలనలో ఏమి జరగని అభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని భగవంతుడిని వేడుకోవడం జరిగిందన్నారు. కావలి నియోజకవర్గంలో టిడిపి ఇన్‌చార్జ్ మాలేపాటి చేస్తున్న కృషిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కావలి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి నేతలు పమిడి రవికుమార్‌చౌదరి, గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతిబాబురావు, మన్నవ రవిచంద్ర, మొగిలి కల్లయ్య, ఏగూరు చంద్రశేఖర్, దేవకుమార్ మాదిగ, పోతుగంటి శ్రీకాంత్, గొట్టిపాటి రాము, ద్రోణాదుల వాసంతి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు.

# సచివాలయాలతో సమస్యల పరిష్కారం

**అనుమసముద్రంపేట, జనవరి18 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి గ్రామీణస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిచవాలయాలు, వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేశారని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకొని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఏఎస్‌పేట మండలం గుడిపాడులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి కి స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. తొలుత గుడిపాడులో 35లక్షల రూపాయలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, 21.80లక్షలతో నిర్మించిన రైతు భరోసాకేంద్రాన్ని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ప్రారంభించారు. దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పలు కాలనీలకు వెళ్ళి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజల సంక్షేమానికి చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి కరపత్రాలను అందజేశారు. ఎస్సీ, ఎస్టీ కాలనీవాసులు రోడ్లు, తాగునీ, డ్రైనేజీ సమస్యలను విన్నవించడంతో అప్పటికప్పుడు ఆయా శాఖల అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. ఇప్పటికే నివేదికలు తయారు చేసి ఉన్నాయని త్వరలో మంజూరు చేయనున్నామన్నారు. ఎవరిక సమస్య వచ్చినా వాలంటీర్ల ద్వారా సచివాయాలకు తెలిపి పరిష్కరించుకోవాలన్నారు. ఈసందర్భంగా అనుమసముద్రం గ్రామం వద్ద జడ్పీటిసి సభ్యురాలు పందిళ్ళపలి లరాజేశ్వరమ్మ, మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్‌సందానిబాషా లు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పద్మజారెడ్డి, గుడిపాడు సర్పంచ్ కె.రమాదేవి, ఎంపిటిసి సభ్యురాలు జిల్లా వక్ఫ్‌బోర్డు వైస్‌చైర్మెన్ షేక్ షౌకత్‌అలీ, మండల వౌసిపి నాయకులు కె.నర్సింహారెడ్డి, పులిమి రమేష్‌రెడ్డి, షేక్ జిలానీబాషా, కల్లూరు ప్రభాకర్‌రెడ్డి, తిప్పఇరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి, కోటిరెడ్డి, దూగా భాస్కర్‌రెడ్డి, తహసిల్దార్ సుభద్ర, ఎంపిడిఒ ఎం.భాస్కర్, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

# సిఎం కప్ క్రీడా పోటీలకు జిల్లా జట్ల ఎంపికలు

**నెల్లూరు, జనవరి18 ప్రభాతవార్త-విద్య** వచ్చే నెల తిరుపతిలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సిఎం కప్ క్రీడాపోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపికలను ఈనెల 21,24 ,25 తేదీల్లో నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో నిర్వహించనున్నామని జిల్లా క్రీడాప్రాదికార సంస్థ చీఫ్‌కోచ్ ఆర్‌కె.యతిరాజ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 21వ తేదీన పురుషులు, మహిళలకు అథ్లెటిక్స్, బాక్సింగ్, టేబుల్ టెన్నిస్, బాస్కెట్‌బాల్, బ్యాడ్మింటన్, టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్ లలో ఎంపికలను ఉంటాయన్నారు. 24వ తేదీన పురుషులు, మహిళలకు హాకీ, ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్ లలో ఎంపికలను నిర్వహిస్తామన్నారు. 25వ తేదీన పుట్ బాల్, హ్యాండ్‌బాల్, కబడ్డీ, వాలీబాల లలో ఎంపికలను ఉంటాయన్నారు. 15 సంవత్సరాలు నిండిన క్రీడాకారులు ఆధార్స్‌కార్డు జెరాక్స్, ఒరిజినల్స్‌తో హాజరు కావాలన్నారు.

# పెన్నమ్మ ఒడిలో ఘనంగా గొబ్బెమ్మల పండగ











నెల్లూరులోని పెన్నాతీరంలో బుధవారం గొబ్బెమ్మలపండగను నగరవాసులు ఘనంగా జరుపుకున్నారు. వేలాదిమంది తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. వివిధ ఆలయాల ప్రతిమలను నదీతీరంలో ఏర్పాటుచేశారు. వివిధ కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్, జెడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందిలేకుండా కార్పొరేషన్ అధికారులు అన్ని ఏర్పాట్లుచేశారు. చిన్నారులు ఆడుకునేందుకు రంగులరాట్నం, ఆటబొమ్మలు, ప్రదర్శనలు ఏర్పాటుచేయడంతో చిన్నారులు సందడి చేశారు. సాయంత్రం నగరవాసులు భారీగా తరలిరావడంతో పెన్నానదిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది.

ఫోటోలు: నందా మాల్యాద్రి

# స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ప్రత్యేక బందోబస్తు

**కోవూరు, జనవరి 18ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 22న జరగబోయే ఏపీఎస్‌ఎల్ పీఆర్‌బీ కానిస్టేబుల్ నియామక ప్రిలిమినరీ పరీక్షా పత్రాలు భద్రపరచే స్ట్రాంగ్ రూమ్‌ను బుధవారం ఆయన నిశితంగా పరిశీలించారు.

అదేవిధంగా ఈ ప్రాంతంలో సీసీ కెమెరాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆయన కళాశాల చుట్టుపక్కల ఏర్పాటు చేసిన భద్రతను స్వయంగా పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఏర్పాటు చేసిన ఆర్మ్‌డ్ గార్డ్‌లు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ పరిశీలనలో ఆయన వెంట రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి, కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై డి. వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్, విభాగాధిపతులు ఉన్నారు.



# ఏపీ జెన్‌కో 365రోజుల పోరాట సభను విజయవంతం చేయండి

**నెల్లూరు, జనవరి18 ప్రభాతవార్త-విద్య** ఏపీ జెన్‌కోను ప్రయివేటీకరించటాన్ని నిరశిస్తూ చేపట్టిన పోరాటాలు 365 పూర్తిచేసుకున్న సందర్భంగా ఈనెల 21న ముత్తుకూరులోని ఏపీ జెన్‌కో ప్లాంట్ వద్ద నిర్వహిం తలపెట్టిన బహిరంగ సభను అందరూ పాల్గొని విజయవంతం చేయ్యాలని ఏపీ జెన్‌కో, పరిరక్షణ కమిటీ నాయకులు కోరారు. బుధవారం నగరంలోని స్థానిక సిపిఎం పార్టీ జిల్లా ప్రధానకార్యాలయంలో వామపక్షాల ఆద్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతు ఏపీ జెన్‌కోను ప్రయివేటీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేబినేట్ తీర్మానాన్ని జరిపి ఈనెల 21వ తదీకి ఏడాది



పూర్తిఅవుతుందన్నారు. దీనిని వ్యతిరేఖిస్తూ గత 365రోజులుగా ఏపీజెన్‌కో, పరిరక్షణ కమిటీల ఆధ్వర్యంలో నిర్విరామంగా ఆందోళణ కార్య క్రమాలు చేపట్టామన్నారు. ఈ పోరాటాల ఫలితంగా జెన్‌కో ప్రయివేటీకరణను తాత్కాలికంగా నిలిపివేయటం జరిగిందన్నారు. కానీ పూర్తిగా నిర్ణయ్యాన్ని ఉపసంహరిచుకోలేన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతు జెన్‌కో ప్రయివేటీ కరణను పూర్తిగా రద్దుచేయ్యాలని, ప్రభుత్వంలోనే సంస్థను కొనసాగేలా చూడాలన్నారు. తాము నిర్వహించిన పోరాటాల ఫలితంగా టెండర్ల ప్రక్రియ తాత్కాలికంగా వాయిదా పడిందని, తమ పోరాటాలకు పూర్తి ఫలితం చేకూరాలంటే ప్రయివేటీకరణను రద్దుచేయ్యాలన్నారు. గత 365 రోజులుగా నిర్వహిస్తున్న పోరాటాలకు సూర్తిగా ఈనెల 21న ముత్తుకూరులోని ఏపీజెన్‌కో గేటు వద్ద ఉదయం 9 గంటలకు భారీ బహిరంగసభను చేపట్టనున్నామన్నారు. ఐఎఫ్‌టియూ న్యూ నాయకులు పసుపులేటి యానాదయ్య మాట్లాడుతు తాము ఐక్యంగా నిర్వహించ తలపెట్టిన సభలో కుల, మత ప్రాంతాలకు అతీతంగా అన్నీ రాజకీయ, ట్రేడ్ యూనియన్స్, ప్రజాసంఘాలు, విద్యుత్ ఉద్యోగులు అందరూ పాల్గొని విజయవంతం చేయ్యాలని కోరారు. సిపిఐఎంల్ న్యూడెమెక్రసీ నాయకులు సిఎస్ సాగర్, ఏఐటియూసీ నాయకులు రామరాజు, ఐఎఫ్‌టియూ నాయకులు కే.రాంబాబు, గోగుల శ్రీనివాసులు, గడ్డం అంకయ్య, ఏ.అనిల్, సునీల్

# రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన ఎన్టీఆర్

**నెల్లూరు జనవరి 18, ప్రభాతవార్త-వైద్యం** ప్రపంచ, దేశ, రాష్ట్ర రాజకీయాల్లో తనదైన శైలిలో చరిత్ర సృష్టించిన ఘనుడు ప్రముఖ దివంగత సినీనటుడు, మాజీముఖ్యమంత్రి నందమూరి.తారకరామారావని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.,చంద్రమోహన్‌రెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్‌లు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా లెజెండరీ మెగా రక్తదాన శిబిరాన్ని అబ్దుల్‌అజీజ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి పాల్గొని రక్తదాన శిబిరాన్ని అబ్దుల్‌అజీజ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో మాజీ కార్పొరేటర్లు దొడ్డపనేని.రాజానాయుడు, పెంచలనాయుడులు రక్తదానం చేశారు.

ఈ సందర్భంగా సోమిరెడ్డి, అబ్దుల్‌అజీజ్‌లు



మాట్లాడుతూ ఎలాంటి అనుభవం లేకుండానే రాజకీయాల్లోకి వచ్చిన ఎన్టీఆర్‌కు దేశంలోనే కాకలు తీరిన నేతలకు రాని వినూత్న ఆలోచనలు వచ్చాయన్నారు. కూడు, గూడు, గుడ్డ నినాదంతో పేద ప్రజల జీవితాల్లో సమూల మార్పులు తెచ్చిన ఘనత రామారావుదన్నారు. పక్కా ఇళ్ళతో దేశానికి పరిచయం చేసింది ఆయనని వెల్లడించారు. పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు చేయడంతోపాటు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, మండల వ్యవస్థ ఏర్పాటు, హార్స్ పవర్ రూ.50లకే ఏడాదంతా కరెంటు, రైతులకు వడ్డీరాయితీ, సామాజిక పింఛన్లు లాంటి ఎన్నో వినూత్న కార్యక్రమాల సృష్టి కర్త ఎన్టీఆర్‌దేనన్నారు.

ప్రస్తుత రాజకీయాల్లో సంక్షేమం ఇస్తే అభివృద్ధి ఉండటం లేదని, ఎన్టీఆర్ సంక్షేమాన్ని అభివృద్ధిని ఒక సమతుల్యతతో పాటించేవారన్నారు. ఎన్టీఆర్ నాగార్జున సాగర్ డ్యాంను నిర్మించారని, హెల్త్ వెటర్నరీ యూనివర్శిటీలను స్థాపించి యువతకు, రైతులకు పేదవారికి అన్ని సమానంగా అందేలా చూసేవారని రాజుకు ఉండాల్సిన లక్షణాలు అవేనన్నారు.

ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత కేవలం తెలుగుదేశం పార్టీదే కాదని, ప్రతి యువకుడిపై ఉందన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని రాక్షసుడి కబంధహస్తాల నుండి కాపాడుకోవాలంటే అందరం కలిసి చంద్రబాబునాయుడుని గెలిపించి ఎన్టీఆర్ కలలుగన్న ఆంధ్రరాష్ట్రాన్ని తిరిగి తెచ్చుకోవాలన్నారు. అలాగే 13,16, 31, 22, 27 డివిజన్లలో పలువురు టీడీపీ నేతలు ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ వర్ధంతుల్లో అబ్దుల్ అజీజ్ పాల్గొని ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాష్ట్ర పార్టీ కార్యదర్శి జన్ని.రమణయ్య, రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షుడు జడ్.శివప్రసాద్, పనబాక.భూలక్ష్మి, సాభిర్‌ఖాన్, జలదంకి.సుధాకర్ గోడ.పద్మపాల్గొన్నారు.

## 21వ సారి రక్తదానం చేసిన టిడిపి నేత రాజ్‌కుమార్‌చౌదరి



**కావలి, జనవరి 18 ప్రభాతవార్త:** టిడిపి కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు, సీనియర్ నేత గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి 21వ సారి రక్తదానం చేసి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కావలి పట్టణ ట్రంకురోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆయన రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రక్తదానం చేయడం వల్ల కొంత మంది జీవితాలను కాపాడవచ్చునన్నారు. యుగపురుషుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా చేపట్టిన ఈ రక్తదాన కార్యక్రమం ప్రాణాపాయంలో వున్న ఎంతో మందిని ఆదుకొని బతికిస్తుందన్నారు. యువత రక్తదాన ఉద్యమంలో అగ్రభాగాన వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు,లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్లూరి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, ఏగూరు చంద్రశేఖర్, పట్టణ ఉపాధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, కార్యదర్శి జ్యోతిబాబురావు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహానుభావుల కోవకు చెందిన మహనీయుడు ఎన్టీఆర్



**కావలి, జనవరి 18 ప్రభాతవార్త:** మహానుభావుల కోవకు చెందిన మహనీయుడు స్వర్గీయ ఎన్.టి. రామారావు అని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు కొనియాడారు. కావలి పట్టణ ట్రంకురోడ్డు ఎయం బేకరీ ఎదురుగా వున్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద మాలేపాటి నాయకత్వంలో బుధవారం ఎన్టీఆర్ 27వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ విగ్రహానికి గజమాలలు వేసి మాలేపాటి, టిడిపి నేతలు ఘనమైన నివాళులర్పించారు. వర్ధంతిని పురస్కరించుకొని రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమాల్ని మాలేపాటి ప్రారంభించారు. పేద ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాలేపాటి మాట్లాడారు. మహానుభావుల యుగానికి ఒక్కరే పుడతారని అలాంటి మహానుభావుడు, మన దేవుడు తారక రాముడు అని కొనియాడారు. అన్నా, అన్నా అని ఆర్తిగా కోట్ల మందితో పిలిపించుకున్న ఘన చరిత్ర ఎన్టీఆర్‌కే సాధ్యమైందన్నారు. చరిత్రకారుడు, యుగపురుషుడు నందమూరి తారక రామారావు ఆశయాలను తెలుగుదేశం పార్టీ కొనసాగిస్తుందన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమానికి తరలివచ్చిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు మాలేపాటి ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదల ఆశాజ్యోతి ఎన్టీఆర్



**వెంకటాచలం జనవరి 18 ప్రభాతవార్త:** పేద బడుగు బలహీన వర్గాలు గుండెలల్లో ఎప్పుడు ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచారని వెంకటాచలం మండల టిడిపి అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ పేర్కొన్నారు. వెంకటా చలం లోని టిడిపి కార్యలయంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లుర్పించారు.సినిమా రంగము నుంచి రాజకీయాలలోకి వచ్చిన ఎన్టీఆర్ కొద్ది కాలంలోనే పేదల గుండెలల్లో చేరగని ముద్రవేశారన్నారు.పేదవాడి కూడు,గుడ్డ,కీలో 2 రూపాయలకే కిలో బియ్యం, వృద్దులకు, వితంతవులకు, వికలాంగులకు, పక్కా గృహాలు ప్రవేశపెట్టి అనేక పదకాలకు శ్రీకారం చుట్టారన్నారు.మండలి పట్వాడి పటేలా వ్యవస్థలను రద్దు చేసి విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకొని వచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.అయన ప్రవేశపెట్టిన పధకాలు ఎంతో మంది పేదల జీవితాలల్లో వెలుగులు నింపాయన్నారు.ఈకార్యక్రములో మండలంలోని టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మర్రిపాడు మండలంలో ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు



**మర్రిపాడు,జనవరి18ప్రభాతవార్త:** నట సార్వభౌమ, తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 27వ వర్ధంతిని మర్రిపాడు మండలంలో బుధవారం టిడిపి నాయకు లు ఘనంగా నిర్వహించారు. మండలంలోని చినమాచనూరు, కంద్రిక తిక్కవరం గ్రామాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు , ఎన్‌టిఆర్ అభిమానులు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివా ళులర్పించారు. చిన్నమాచనూరు, తిక్కవరం లో ముఖ్య అతిథిగా మండల పార్టీ అధ్యక్షుడు ఆరికట్ల జనార్ధన్‌నాయుడు హాజర య్యారు. ఈకార్యక్రమంలో మాదుపూరు చంద్రబాబు, నెల్లూరు తిరుప తినాయుడు, గంగినే సుబ్బరాయుడు ,గంగినేని వెంకటేశ్వర్లు, హర్ష, శ్రీను, నాగేశ్వరరావ్, ప్రభాకర్, కొండయ్య, సుబ్బరాయుడు, మస్తాన్, రమణయ్య, భాస్కర్, పావులూరు వెంకటరామయ్య, తమాటం బాలగురవారెడ్డి, బ్రహ్మయ్య, రామ్మోహన్, ఈశ్వర్‌రెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు .

## తెలుగుజాతి కీర్తిని నలుదిశలా చాటిన ఎన్టీఆర్



**నెల్లూరు జనవరి 18, ప్రభాతవార్త-వైద్యం:** తెలుగువాళ్ళకు ఎలాంటి గుర్తింపు లేకుండా వారిని మదరాసీయులు అని అమర్యాదగా పిలుస్తున్న తరుణంలో ఎన్టీఆర్ రాజకీయ రంగప్రవేశం చేసిన తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడి, తెలుగుజాతిని నలుదిశల చాటిచెప్పిన మహోన్నతవ్యక్తి ఎన్టీఆర్‌ని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ అధ్యక్షుడు ధర్మవరం.సుబ్బారావు కొనియాడారు. 27వ ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని నగరంలోని నర్తకి సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ నటుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా, స్టూడియో అధినేతగా రాజకీయవేత్తగా, ముఖ్యమంత్రిగా ఎవరికి సాధ్యం కాని రికార్డులను సృష్టించిన బహుముఖ ప్రజ్ఞాశాలని రామారావుని అన్నారు. తెలుగు ప్రజల చేత అన్నా అని పిలిపించుకున్న మహానటుడు ఎన్టీఆర్, ప్రస్తుతం చూస్తే రాజకీయాలు ఎంతహీనంగ దిగజారిపోయాయంటే ఎన్టీఆర్ విగ్రహాలను పట్టపగలే ధ్వంసం చేసేస్థాయి దిగజారి, హత్యా రాజకీయాలు చేసుకున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. మానవత్వం మరచి దౌర్భాగ్య రాజకీయాలకు ఇప్పుడు నేతలు దిగజారిపోయారన్నారు. మరలా రాజకీయాలకు పూర్వవైభవం రావాలంటే టీడీపీ అధికారంలోకి రావాలన్నారు. అనంతరం అన్నదాన చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధర్మవరం.గణేష్‌కుమార్, సందీప్‌కుమార్, వజ్రావతమ్మ, సరోజనమ్మ, పద్మ, ఈస్వరిభాయి, రాజ, చంద్ర, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు రూరల్ పరిధిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**నెల్లూరు జనవరి 18, ప్రభాతవార్త-వైద్యం:** విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి.తారకరామారావు 27వ వర్ధంతి వేడుకలు సౌత్‌మోపూరు, ఆమంచర్ల, కందమూరు, కొత్తవెల్లంటి, పాత వెల్లంటిలలో ఘనంగ టీడీపీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో, నెల్లూరు పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్ జలదంకి.సుధాకర్ సూచన మేరకు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నెల్లూరు మండల టీడీపీ అధ్యక్షుడు పముజుల.సందీప్, రైతు కార్యదర్శి అన్నం.సుధాకర్‌గౌడ్, సౌత్‌మోపూరు గ్రామ అధ్యక్షుడు రామయ్య, ఆమంచర్ల గ్రామ అధ్యక్షుడు కొమ్మి.హర్ష, టీడీపీ మహిళా అధ్యక్షురాలు వెంకటరమణమ్మ, కొమ్మి.శివాజి, సింహాద్రి, పెంచలయ్య శ్రీనివాస్‌రెడ్డి, పలు గ్రామాలకు చెందిన అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వనం.వెంకటేశ్వర్లు, మస్తానయ్య, శివకుమార్, మల్లిఖార్జున, మహేంద్ర, నరసయ్య, సుధాకర్, రవికుమార్ తదితరులు రక్తదానం చేశారు.

## మహిళలకు ఆస్తి హక్కు కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్



**కోవూరు, జనవరి 18 ప్రభాతవార్త :** మహిళలకు ఆస్తి హక్కు కల్పించి వారిలో సామాజికంగా , రాజకీయంగా చైతన్యం తెచ్చిన మహనీయుడు దివంగత నేత ఎన్టీఆర్ అని కోవూరు టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. కోవూరులోని పెళ్లకూరు కాలనీ వద్ద ఆ మహనీయుని చిత్రపటానికి బుధవారం ఆయన వర్ధంతిని పురస్కరించుకుని పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ స్థాపించిన 9 నెలలలోనే అధికారం కైవసం చేసుకుని విద్యావంతులకు రాజకీయ అవకాశం కల్పించిన నేత ఆయనే అన్నారు. అప్పట్లో ప్రజలను ఇబ్బందులు పెడుతున్న కరణాలు మున్సీ వ్యవస్థను రద్దు చేసి రెవెన్యూ వ్యవస్థలో కీలక మార్పు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఆయన అడుగుజాడల్లో చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతూ 2024లో తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, బీసీ సంఘం నాయకులు , కృష్ణచైతన్య, నాగేశ్వరరావు, చౌదరి, ఆదిశేషారెడ్డి, కృష్ణప్రసాద్, శివప్రసాద్ ఆచారి, ప్రసాద్, వై. వెంకటరమణమ్మ, రవిచంద్ర, ఎం. సుధాకర్, బాల రవి, సూరిశెట్టి శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, గోవిందు, జహంగీర్, నాటకరాణి వెంకట్, తదితరులు ఉన్నారు.

## పేటలో ఎన్‌టిఆర్‌కు ఘన నివాళులు



**అనుమసముద్రంపేట, జనవరి18ప్రభాతవార్త:** తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు, తెలుగుప్రజల హ ృదయాల్లో ఆరాధ్యదైవంగా చిరస్థాయిగా నిలిచిపోయిన తెలుగుదేశం వ్యవస్థాపకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 27వ వర్ధంతిసందర్భంగా స్థానిక ఏఎస్‌పేట బస్టాండ్ సెంటర్‌లో ఉన్న ఎన్‌టిఆర్ కాంస్య విగ్రహానికి ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్యనాయుడు, విజయడైరీ డైరెక్టర్ తలచీరు సుబ్బరాయుడు , టిడిపి నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ 1982మార్చి 29న తెలుగుదేశంపార్టీని స్థాపించి 9నెలల్లో టిడిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత ఎన్‌టిఆర్‌కే సాధ్యమైందన్నారు. ఆనాటి నుడి స్త్రీలకు అన్ని రంగాల్లో ప్రాముఖ్యతను కల్పించిన ఘనత ఎన్‌టిఆర్ సొంతమన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కంచర్ల శ్రీధర్‌నాయుడు, అల్లంపాటి కృష్ణారెడ్డి, ఖాజామియా, ఆర్‌ఎంపి సద్దాం హుసేన్, వాకిచర్ల బాబు, అబ్దుల్, యస్దాని, గంగవరపు పద్మయ్య, నారె వెంకటరావ్, నవాబ్‌జాన్, నజీర్ అహ్మద్, షఫి, షానవాజ్, అస్మత్, వెంకటస్వామి, నారాయణ, రామిశెట్టి భాస్కర్‌నాయుడు పాల్గొన్నారు.

## తెలుగుజాతి ఔన్నత్యాన్ని చాటిన మహనీయుడు ఎన్‌టిఆర్

**చేజర్ల,జనవరి18ప్రభాతవార్త:** తెలుగుజాతి ఔన్నత్యాన్ని, కీర్తిప్రతిష్టలను దేశవ్యాప్తంగా తెలియజేసిన మహానుభావుడు నందమూరి తారకరామారావు అని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు మురళీకన్నబాబు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నాగులవెలటూరు, చేజర్ల లో జరిగిన ఎన్‌టిఆర్ 27వ వర్ధంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారకరామారావు రాజకీయాల్లోకి రాకముందు ప్రజలకు ఎలాంటి అవసరాలున్నా వారే రాజకీయనాయకుల వద్దకు వెళ్ళి పనిచేసుకునేవారు . కానీ నందమూరి తారకరామారావు టిడిపి స్థాపించి ఎన్నికల్లో పోటీ చేసి తెలుగుదేశంపార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన అనంతరం ప్రజలవద్దకే పాలన అంటూ పాలన నేరుగా ప్రజల ముంగిటకే తీసుకెళ్ళిన మహనీయుడు ఎన్‌టిరామారావు అని పేర్కొన్నారు. జనతావస్త్రాలు, 2రూపాలకే కిలో బియ్యం, పేదలకు పక్కా ఇళ్ళు మంజూరు చేసి రాజకీయం గురించి పూర్తిస్థాయిలో ప్రజలకు తెలియజేసిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కుతుందన్నారు. ఆయన పాలన అంతా జనరంజకంగా ఉండేదన్నారు . ప్రకృతి సహకరించి రైతులు పాడిపంటలతో వర్ధిల్లారన్నారు. ఆయన శతజయంతి ఉత్స వాల్లోనే 27వ వర్ధంతిని చేసుకోవాల్సి న పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పిచ్చితుగ్లక్ పరిపాలనను అంతమొందించే రోజులు దగ్గరపడ్డాయన్నారు. తెలుగుదేశం హయాంలో అభివృద్ధి , సంక్షేమం రెండు కళ్ళుగా భావించి అభివృద్ధి చేశారన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం వస్తువుల ధరలు పెంచి ప్రజలపై పన్నుల భారాన్ని మోపి సామాన్యుడు బ్రతకలేని స్థితికి వచ్చిందన్నారు . ఎన్‌టిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను దేశంలోని పలు రాష్ట్రాలు అనుసరిస్తున్నాయన్నారు .మహిళలకు ఆస్తిహక్కులో వాటా కల్పించిన వ్యక్తి నందమూరి తారకరామారావేనని గుర్తు చేశారు. 30సంవత్స రాల క్రితమే ఆయన మహిళలకు ఆస్థిలో వాటా కల్పించారంటే ఆయన ముందుచూపు ఏమేరకు ఉంటుందో అర్థం చేసుకోవచ్చున్నారు. ఇప్పటికీ కేంద్రంతోపాటు పలు రాష్ట్రాలు కూడా మహిళలకు ఆస్థిహక్కు ఇచ్చేందుకు చట్టాలను చేస్తున్నారన్నారు .నాగులవెలటూరులో లెజెండరీ బ్లడ్ క్యాంప్ ఏర్పాటు చేసిన నాగులవెలటూరు దత్తత స్వీయకర్త వేలూరు కేశవచౌదరి అభినందనీయుడన్నారు . టిడిపి ప్రజలకు అందుబాటులోఉండి అవసరాలు తీర్చేందుకు ముందుంటుందన్నారు. గత ఏడా జరిగిన రక్తదానంలో రాష్ట్రంలోనే 2వ స్థానాన్ని సాధించిన గ్రామం నాగులవెలటూరని గుర్తు చేశారు. చేజర్లలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్యనాయుడు నాగులవెలటూరులోని ఎన్‌టిఆర్ వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగులవెలటూరులో ఎన్‌టిఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కేశవచౌదరి సన్నాహాలు చేస్తున్నా రన్నారు. వచ్చే వర్ధంతి నాటికి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సామాన్యప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టాలను తీర్చడంలో తెలుగుదేశంపార్టీ ఎప్పుడూ ముందంజలో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రక్తదానం, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు . కార్యక్రమ నిర్వాహకులు వేలూరు కేశవచౌదరి మాట్లాడుతూ నాగులవెలటూరు గ్రామస్తులు టిడిపికి వెన్నంటే ఉంటారని , రాష్ట్రంలో ప్రస్తుతం నడుస్తున్న పిచ్చితుగ్లక్ పరిపాలన అంతమయ్యేరోజు దగ్గరలో ఉందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యులు, వేధింపులతో ఉద్యోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో కేశవచౌదరి సతీమణి వేలూరు రేవతి, మండల టిడిపి అధ్యక్షుడు రావి లక్ష్మీనరసారెడ్డి, మాజీ ఎంపిపి రావి పెంచలరెడ్డి, టిడిపి నాయకులు తలచీరు హజరత్తయ్య, స్థానిక సర్పంచ్ ఎస్.కె.మస్తాన్,దౌపాటి సుందరయ్య నాయుడు , కూచి నరసయ్య, వేణు, తిరుపతి, చీర్ల వెంకటేశ్వర్లు, పలు గ్రామాల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధార్‌సేవలను సద్వినియోగం చేసుకోండి



**అనంతసాగరం,జనవరి18ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంత సాగరంలోని సచివాలయం 1లో ఆధార్ మొబైల్‌క్యాంప్‌ను గురువారం నిర్వహిస్తారని మండల అభివృద్ధి అధికారి మధుసూధన్‌రావ్ తెలిపారు. ఈసందర్భంగా ఆధార్ నమోదు, వేలిముద్రలు, చిరునామా, ఫోన్‌నెంబర్ లింక్, బయోమెట్రిక్ అప్‌డేట్ చేయబడుతుందని, మండల ప్రజలు ఈ సేవాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రాపూరులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**రాపూరు, జనవరి 18 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి వేడుకలను బుదవారం రాపూరు లో ఘనంగా నిర్వహించారు. రాపూరు మండ ల తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షుడు దందోలు వెం కటేశ్వర రెడ్డి, రాపూరు పట్టణ పార్టీ ఆధ్యక్షుడు షేక్ ముక్తియార్ ఆధ్వర్యంలో భారీగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి నువ్వుల శివరామకృష్ణ, నాయకులు బొమ్మిరెడ్డి రవీంద్రా రెడ్డి,ఖాజామోహిద్దిన్, ప్రకాష్ రావు, వెంకటరామి రెడ్డి, నరసింహులు, గజరా వేణుగోపాల్, పాపయ్య, అహ్మద్, గౌస్ బాషా,రెహమాన్, బి.నరసింహులు, మహేష్, బత్తల సాయి, బాలయ్య, లతీఫ్,రసూల్, సీకిందర్, వసంతరావు, నరేంద్ర,కరీమా, గోపి, మహిళా నాయకురాలు వెంకటరమణమ్మ తదితరులున్నారు.

## రాపూరులో ఘనంగా గొబ్బెమ్మ నిమజ్జనోత్సవాలు

**రాపూరు, జనవరి 18 ప్రభాతవార్త:** రాపూరు మండలంలోని పలు గ్రామాలలో బుదవారం గొబ్బెమ్మ నిమజ్జనోత్స వాలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా రెండు రోజుల నుండి గ్రామాలలో ప్రత్యేకంగా గొబ్బెమ్మలకు పందిళ్ళు వేసి గొబ్బెమ్మలను నిలుపుచేసి మహిళ ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి పెద్ద ఎత్తున గొబ్బెమ్మలు తడుతూ పాటలు పాడుతూ మహిళలు ఉత్సా హంగా పూజలు నిర్వహించారు. అనంతరం సమీపంలో వున్న చేరువులలో గొబ్బెమ్మలను నిమజ్జనం చేశారు.

## డాక్టర్ వై.కె.విశ్వనాథ్ మాదిగ పర్యటనను విజయవంతం చేయాలి




**కావలి, జనవరి 18 ప్రభాతవార్త:** మహజన సోషలిస్ట్ పార్టీ(ఎంఎస్‌పి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వై.కె.విశ్వనాథ్ ఈ నెల 21వ తేది జిల్లా పర్యటనను జయప్రదం చేయాలని ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ నేతలు పిలుపునిచ్చారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంఎస్‌పి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏసురత్నం మాదిగ, ఉమ్మడి నెల్లూరు జిల్లా మహజన పార్టీ మహిళా అధ్యక్షురాలు జానకి, ఎమ్మార్పీఎస్ నేత వరప్రసాద్ మాదిగలు పాల్గొని మాట్లాడారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందాకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో బెంగుళూరులో జాతీయ సమావేశం ఈ నెల 11వ తేది జరిగిందన్నారు. ఊహించని రీతిలో ఈ సమావేశం విజయవంతమైందన్నారు. ఈ సమావేశంలో మహజన సోషలిస్ట్ పార్టీ రెండు రాష్ట్రాల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, మాదిగ ఉద్యోగ సంఘాల నేతలు పాల్గొని పలు అంశాలపై చర్చించారన్నారు. రాష్ట్ర మహజన పార్టీ అధ్యక్షులుగా డాక్టర్ వై.కె.విశ్వనాథ్‌ను మందాకృష్ణ మాదిగ నియమించారన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వై.కె.విశ్వనాథ్ జిల్లా పర్యటనలో భాగంగా ఈ నెల 21వ తేది నెల్లూరు అంబేద్కర్ భవన్‌కు విచ్చేస్తారన్నారు. అభినందన సభ వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని మాదిగ సోదరులు, మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ రాష్ట్రంలో దళితులు అణగారిపోతున్నారన్నారు.ఈ సమావేశంలో ఎంఎస్‌పి స్టూడెంట్ ఫెడరేషన్ నేత దొరబాబు, మండల కన్వీనర్ కత్తి శివయ్యలు పాల్గొని మాట్లాడారు.

## వింజమూరులో ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు



**వింజమూరు, జనవరి18ప్రభాతవార్త:** వింజమూరు పాతబస్టాండు సెంటర్‌లో తెలుగుకళామతల్లి ముద్దుబిడ్డ, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి వేడుకలను వింజమూరులో ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండు సెంటర్‌లో బుధవారం ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుప్రజల ఖ్యాతిని, ప్రపంచం నలుమూలలా చాటిన గొప్ప మహనీయుడన్నారు. తెలుగుదేశంపార్టీని స్థాపించి అనతి కాలంలో అధికారం చేపట్టి , పేద,బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా అనేక సంక్షేమ పథకాలను అమలుపరచి ప్రతి హృదయంలో శాశ్వతంగా నిలిచిపోయాడన్నారు. రాజకీయాల్లోకూడా తనదైన శైలిని పాటిస్తూ నూతన ఒరవడిని సృష్టించారన్నారు. తెలుగుప్రజలు హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయాడన్నారు. ఈకార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ దంతులూరి వెంకటేశ్వరరావ్, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, నాయకులు కొండపల్లి వెంకటేశ ్వర్లునాయుడు, పాములపాటి మాల్యాద్రి, మంచాల శ్రీనివాసులునాయుడు, ఎస్సీ సెల్ నాయకుడు గంగపట్ల వెంగయ్య, ఆరికొండ శ్రీనివాసులు, తిరుపతాచారి, జి.సుదర్శన్‌రెడ్డి,షేక్ ఖాజావలి, వై.శ్రీనివాసులునాయుడు, షేక్ మహబూబ్‌బాషా, చావా మహేంద్ర, ప్రసాద్, టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

## టిడ్కో ఇళ్లను ఇప్పటికైనా లబ్దిదారులకు కేటాయించాలి




**కావలి, జనవరి 18 ప్రభాతవార్త:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వ్యాప్తంగా నిర్మాణాలు పూర్తయిన టిడ్కో ఇళ్ళను ఇప్పటికైనా వెంటనే లబ్దిదారులకు కేటాయించాలని సిపియం జిల్లా నాయకుడు, మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని మద్దూరుపాడు టిడ్కో ఇళ్ళను బుధవారం సిపియం నేతలతో ఆయన పరిశీలించారు. అనంతరం కావలి జర్నలిస్ట్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. లబ్దిదారులకు కేటాయించని ఇళ్ళకు వాయిదాలు కట్టాలని బ్యాంకుల నుంచి లబ్దిదారులకు నోటీసులు అందుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాపాలాదారులు లేక టిడ్కో ఇళ్ల తలుపులు, ద్వారబందాలు దొంగలు ఎత్తుకెళ్లారన్నారు. ఇప్పటికైనా లబ్దిదారులకు కేటాయించి వారికి నివాసం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంకా అధికారులు మీనమేషాలు లెక్కపెడితే లబ్దిదారులకు అండగా నిలబడి ఉద్యమం చేపట్టాల్సి వస్తుందని ఆయన తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు.ఈ సమావేశంలో సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కావలి మున్సిపాల్టీ పరిధిలో దాదాపు 2 వేల 200 ఇళ్ల నిర్మాణాలు పూర్తయి నిరుపయోగంగా పడి వున్నాయన్నారు. 2017 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం లబ్దిదారుల నుండి 12 వేల 500, 25 వేలు, 50 వేలు, లక్ష రూపాయలు వంతున వసూలు చేసి వున్నారన్నారు. అయినా అప్పటి నుంచి ఇప్పటి వరకు లబ్దిదారులకు ఇళ్ళను కేటాయించలేదన్నారు. పేదలు సొంత ఇంటి కల సాకారం చేసుకునేందుకు దాచుకున్న సొమ్ముతో పాటు అప్పులు చేసి టిడ్కో ఇళ్లకు డబ్బులు కట్టినా నేటికి ఇళ్లను కేటాయించలేదన్నారు. ఇళ్ల కేటాయించకపోయినా బ్యాంకు అధికారులు మాత్రం ఒక్కొక్కరు 9 వేల రూపాయల వంతున కట్టాలని నోటీసులు పంపుతూ లబ్దిదారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. లబ్దిదారులకు వెంటనే ఇళ్ల కేటాయించకపోతే పెద్దఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరికలు చేశారు. ఈ సమావేశంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్, సిపియం పార్టీ నాయకులు పెంచల నరసింహం, బోగిశెట్టి వెంకటేశ్వర్లు, చెన్నయ్య, బాబురావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొని మాట్లాడారు.

## పేదల హృదయాల్లో చిరస్మరణీయుడు ఎన్‌టిఆర్



**వింజమూరు,జనవరి18ప్రభాతవార్త:** పేదల హృదయాల్లో చిరస్మరణీయుడుగా స్వర్గీయ నందమూరి తారకరామారావు వెలుగొందుతున్నారని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని చాకలికొండ గ్రామంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి వేడుకల్లో గ్రామస్తులతో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈసందర్భంగా కాకర్ల మాట్లాడుతూ సినీ వినీలాకాశంలో ఎదురులేని నాయకుడిగా , రాజకీయరంగంలో తనకంటూ ప్రత్యేక ముద్రవేసుకొని అధికారంలోకి వచ్చిన వెంటనే పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు అండదండలందించిన గొప్పనాయకుడన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా , రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా అలనాడు ఎన్‌టిఆర్ సుపరిపాలన అందించాడన్నారు. అనేక సంక్షేమ పథకాలకు సృష్టికర్త అని, ఆ పథకాలను రాష్ట్ర ప్రజలు గుర్తుంచుకున్నారన్నారు. ఎన్‌టిఆర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఎన్‌టిఆర్ రాష్ట్రాభివృద్ధికి చేసిన కృషిని ఉమ్మరాష్ట్రాల ప్రజలు ఇప్పటికీ గురు_ంచుకున్నారన్నారు. సర్వతోముఖాభివృద్ధికి ఎన్‌టిఆర్ ఎనలేని కృషి చేశాడన్నారు. అలాంటి మహానాయకుడి ఆశయ సాధనకు కృషి చేయాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కాకర్ల వెంకటేష్, కూనల వెంకటేశ్వర్లు, పెండ్యాల కొండల రావ్ , మబ్బు బుచ్చయ్య, దిండు మహేష్, ఉప్పిరెట్ల వెంకటేశ్వర్లు , గడ్డం రమణారెడ్డి, కాకర్ల హుసేన్‌నాయుడు, కాకర్ల వెంగళరావ్, గోళ్ళ రమణయ్య, గోళ్ళ వెంకటేశ్వర్లు, పత్తిపాటి కృష్ణయ్య, అడుసుపల్లి తిరుపాలు, ఎన్‌టిఆర్ అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు , గ్రామస్తులు పాల్గొన్నారు .

## బీసీలకు మేలు జరిగింది వైసీపీ పాలనలోనే



**కోవూరు, జనవరి 18ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని బీసీ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా ఎంతో మంది బీసీలకు ఉన్నత పదవులు ఇచ్చారని మండల వైసీపీ బీసీ సంఘం అధ్యక్షుడు కె. మల్లికార్జున కొనియాడారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల విడవలూరులో జరిగిన కార్యక్రమంలో టీడీపీ నాయకుడు కష్ణచైతన్య తమ ఎమ్మెల్యేపైనా, ప్రభుత్వంపైనా విమర్శలు చేయడం ఆయనకు తగదన్నారు. హైదరాబాద్‌లో ఉంటూ వ్యాపారాలు చేసుకుంటూ కేవలం ఉనికి కాపాడుకునేందకే అప్పుడప్పుడు వచ్చి రాజకీయ విమర్శలు చేయడం ఆయనకు తగదన్నారు. సొంత బంధువులే ఆయనను తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారని, కనీసం వార్డు మెంబర్ కూడా కాలేని ఆయన 6 సార్లు ఎమ్మెల్యేగా ఒకసారి మంత్రిగా గెలిచిన ప్రసన్నకుమార్‌రెడ్డిని విమర్శించే స్థాయి లేదన్నారు. కేవలం తన ఉనికిని మరింత పెంచుకునేందుకే సోషల్ మీడియాలో ఆయనే పెట్టుకుని మరలా ఆయనే విమర్శి:చడం తగదన్నారు. ఇప్పటికైనా తమ ఎమ్మెల్యేపై అవాకులు చవాకులు పేలితే మంచిది కాదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇప్పటికే కోవూరులో మీ పార్టీలో అనేక కుంపట్లు ఉన్నాయని, ముందు వాటిని చూసుకోవాలే తప్ప తమ పార్టీని విమర్శిస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంఘం నాయకులు టి. భాస్కర్, మండల వైసీపీ ప్రధాన కార్యదర్శి సుధాకర్, రమేష్, నాగరాజు, తదితరులు ఉన్నారు.

## మహానేత ఎన్.టి.ఆర్‌కి భారతరత్న ఇవ్వాలి



**బుచ్చి జనవరి 18 ప్రభాతవార్త** తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలు దశదిశలా వ్యాపింప చేసిన మ హానాయకుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావుకి భారతరత్న ఇవ్వాలని కోవూరు నియోజకవర్గం ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి కోరారు.బుచ్చిరెడ్డి పా ళెంలో దివంగత నేత ఎన్‌టిఆర్ వర్ధంతి సం దర్భంగా యువనేత విజంం మహేష్‌నాయుడు యూత్ ఆధ్వర్యంలో జరిగిన మోగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదాన ంచేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతు రక్తదానం శిబిరం,వైద్యశిబిరం ఏర్పాటుచేయడం అభి నందనీయమని అన్నారు. సంక్షేమానికి,అభివృద్ధికి నిర్వచనం చెప్పిన మహానీయుడు నందమూర్తి తారకరా మారావు అని ఆయన ప్రశంసించారు.ఈ సందర్భంగా పలువురు సుమారు 50 మంది రక్తదానం చేశారు. ఈకార ్యక్రమంలో డాక్టర్ ఎం .జయరాం కార్డియాలజిస్టు (మెడికవర్ హాస్పటల్), డాక్టర్ ఎం.ఎం వెంకటత రుణ్, మాదాల మల్టీస్పెషాల్టీ హాస్పటల్, డాక్టర్ జి నిశ్చల్ గుమ్మడి హాస్పటల్, డాక్టర్ ఎ.మాల్యాద్రి ఫ్యా మిలి ఫిజిషయన్, ప్రశాంత్ ఐకేర్ కమతం ప్రశాంత్,మాదాల హాస్పటల్ నెల్లూరు వారు వైద్యపరీక్షలు నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో మహేష్‌యూత్ ఎస్‌కె రబ్బీని, పోడేపాటి సు రేష్, పోకూరి సురేష్, బషీర్, విజంం మనోజ్, ప్రభాకర్, వేణుగోపాల్ వైద్యశిబిరంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమం అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైత న్య, జిల్లా రైతు విభాగం నాయకులు నెల్లూరు ప్రభా కర్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య,విజంం రామానాయుడు,జిల్లా బిసి సంఘం నాయకులు బత్తల హరికృష్ణా,బండ్ల కొండయ్య ,దుగ్గిశెట్టి హరినాద్,తాళ్లనరసింహస్వామి,నెల్లూరు దయాకర్‌రెడ్డి, ఇమ్మ డిశెట్టి గోవిందయ్య,వల్లూరు శ్రీని వాసులు,మైనార్టీనాయకులు అక్తర్ ,కాలేషా,అహ్మద్, షబ్బీర్, సందా ని,ఖాదర్‌భాషా,సుల్తాన్,జాపర్,పెద్ద ఎత్తున టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జెండాదిబ్బలో ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు



**సంగం జనవరి 18 ప్రభాతవార్త** సంగం మండలంలోని జెండాదిబ్బ గ్రామంలో నాయక్కులు,కార్యకర్తలు పెద్దఎత్తున ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు నిర్వహించా రు.ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు గూటూ రు కన్నబాబు ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఆయన ఎన్‌టిఆర్ చిత్ర పటానికి పూల మా లలు వేసి నివాళులర్పించారు.అనంతరం కన్నబాబు మాట్లాడుతు తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలు ప్రపంచ వ్యాప్తం చాటి చెప్పిన మహనీయుడు నందమూరి తారకరా మారావు అని ఆయన కొనియాడారు.2 రూపా యాలు కిలో బియ్యం,పక్కాగృహాలు,మహిళలకు సమానహ క్కు వంటి అద్బుత పథకాలు ప్రవేశపెట్టిన మ హానీయుడు అని కొనియాడారు. ఆయన అడుగుజాడలలో మన అధినేత చంద్రబాబునడుస్తున్నారని అ న్నారు.2024లో పార్టీని అధికారంలోకి తీసుకొని వచ్చేందుకు ప్రతి కార్యకర్త,నాయకుడు సైనికుడిలాగా పని చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో పార్లమెంటరీ అధికార ప్రతినిధిఎఎస్‌పేట నాయకులు సుబ్బా నా యుడు టిడిపి నాయకులు గుండ్లపల్లి శ్రీనివాస్‌యాదవ్,బాణా శ్రీనివాసులురెడ్డి,ఆత్మకూరు నియోజకవర్గం మహిళా నాయకురాలు మంజులానాయుడు, రసూల్, జెండాదిబ్బ నాయకులు వేణుబాలు,ఖుద్దీస్, కాశీం ,రత్నం, పెంచల య్య, పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు.పెద్దఎత్తున అన్నదానం (బిరియాని) పంపిణీ చేశారు.అలాగే మండలకేంద్రమైన సంగంలోని చెక్‌పోస్టు వద్ద నాయకులు ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.

## ప్రభుత్వ వైద్యశాలకు మందులు వితరణ



**బుచ్చి జనవరి 18 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం ప్రభుత్వ వైద్యశాలలో దొడ్ల కోదండరామిరెడ్డి దాతృత్వంతో ఏర్పాటు చేసిన మందులను కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి డాక్టర్లకు అంద జేశారు.ఈసందర్భంగా దినేష్‌రెడ్డి కోదండరామిరెడ్డిని అభినందించారు.అనంతరం ఎన్‌టిఆర్ వర్ధంతి సంద ర్భంగా రోగులకు బిస్కెట్లు,ఫ్రూట్స్ పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో సూపర్నెంట్ డాక్టర్ లక్ష్మీ, సర్జన్ డాక్టర్ శ్రీకాంత్,చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సిరాజ్, డాక్టర్ ప్రత్యూషా, దంతవైద్యనిపుణులు డాక్టర్ యశ్వం త్‌రాజు,డాక్టర్ ప్రమోద్,డాక్టర్ అబ్దుల్,హెడ్‌నర్స్ అరుణమ్మ, మెటర్నటీ అసిసె ంట్ రియానా పాల్గొ న్నారు. ఈకార్యక్రమంలో టిడి పి నాయకులుఈకార్యక్రమంలో .ఈకార్యక్రమంలో అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, జిల్లా రైతు విభాగం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేష య్య, విజంరామానాయుడు,జిల్లా బిసి సంఘం నాయకులు బత్తల హరికృష్ణా,బండ్ల కొండయ్య ,దుగ్గిశెట్టి హరి నాద్,తాళ్లనరసిం హస్వామి, ఇప్పగుంటసుధాకర్‌రెడ్డి,నెల్లూరు దయాకర్‌రెడ్డి,ఇమ్మడిశెట్టి గోవిం దయ్య, వల్లూరు శ్రీనివాసులు, దశరద్,బొమ్మా సుబ్బారెడ్డి,పెంచలరెడ్డి,మైనార్టీనాయకులు అక్తర్ ,కాలేషా, అహ్మ ద్,షబ్బీర్, సందా ని,ఖాదర్ భాషా,సుల్తాన్,జాపర్,పెద్ద ఎత్తున టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంగంలో రహదారి భద్రతా వారోత్సవాలు




**సంగం జనవరి 18 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలో జాతీయ రహదారి భద్రతా వారోత్స వాలు ఘనంగా నిర్వహించారు.సంగం హైస్కూల్ సెంటర్‌లో ఉన్న ఆటో స్టాండ్ వద్ద డ్రైవర్లకు మోటర్ వెహికల్ ఇనస్పక్టర్ రాములుఅవగాహన కల్పించారు.సంగం హైస్కూల్ వద్ద నుండి ర్యాలీ నిర్వహిం చారు. పలువురు ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి పథకానికి భూమి పూజ



**బిట్రగుంట, జనవరి 18 ప్రభాతవార్త** మండల కేంద్రమైన కప్ప రాళ్ళతిప్పలోని గురుకుల బాలికల పాఠశాలకు శాశ్విత తాగునీరు అం దించేందుకు కోటి పది లక్షల రూ పాయలతో మంజూరైన తాగునీటి పథకానికి ఎండివో ఆర్.గో విందరావు పూజ చేశారు.ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్య దర్శి లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొ న్నారు.

## ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు



**బుచ్చి జనవరి 18 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని పార్టీ కార్యాలయం వద్ద ఎన్‌టిఆర్ 27 వవర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా కోవూరు నియోజకవర్గం ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి వ్యవహారించారు.మొదట ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దినేష్‌రెడ్డి మాట్లాడుతు అటు సీనిరంగంలో,ఇటు రాజకీయ రంగంలో రారాజుగా వెలుదొందిన మహానీయులు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ అని ఆయన కొనియాడారు.2 రూపాయాలు కిలో బియ్యం,మహిళలకు ఆస్తిహక్కు లాంటివి ప్రవేశపెట్టిన మహానీయుడు అని అన్నారు.ఆయన అడు గుజాడలలో మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు,నారాలోకేష్ నడుస్తు పార్టీని ముందుకు నడిపి స్తున్నారని ప్రశంసించారు.ప్రస్తుతం వైసిపి పాలనపైన ప్రజలు విసిగిపోయారని అన్నారు.2024లో చంద్రబా బునాయుడ్ని ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతి కార్యకర్త,నాయకుడు నడుం బిగించాలని ఆయన పిలుపు నిచ్చారు.పెద్ద ఎత్తున ఎన్‌టిఆర్‌కి నివాళులర్పించారు.ఈకార్యక్రమంలోఈకార్యక్రమంలో అధికార ప్రతినిధి చె ముకుల కృష్ణ చైతన్య, జిల్లా రైతు విభాగం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య,విజంం రామానాయుడు,జిల్లా బిసి సంఘం నాయకులు బత్తల హరికృష్ణా,బండ్ల కొండ య్య,దుగ్గిశెట్టి హరినాద్,తాళ్లనరసింహస్వామి, ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి,నెల్లూరు దయాకర్‌రెడ్డి, ఇమ్మడిశెట్టి గోవిందయ్య,వల్లూరు శ్రీనివాసులు, దశరద్,బొమ్మా సుబ్బారెడ్డి,పెంచలరెడ్డి, సొల్లేటి ప్రభాకర్,ప్రసాద్, శ్రీనివాసులు మైనార్టీనాయకులు అక్తర్ ,కాలేషా,అహ్మద్, షబ్బీర్, సందాని,ఖాదర్‌భా షా,సుల్తా న్,జాప ర్,పెద్ద ఎత్తున టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీపాళెంలో కొనసాగిన గడపగడపకు మన ప్రభుత్వం



**బిట్రగుంట, జనవరి 18 ప్రభాతవార్త** బోగోలు మండలం ఎస్సీపాళెం గ్రామంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం 78వ రోజు కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమా ర్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల కరదీపికలు పంపిణీ చేశారు. వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల పార్టీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, గ్రామ సర్పంచ్ ద్వారం వెంగమ్మ, ఎండివో ఆర్.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాలు సాధించాలంటే టిడిపి అధికారంలోకి రావాలి



**బిట్రగుంట, జనవరి 18 ప్రభాతవార్త** స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్.టి. రామారావు ఆశయాలు అమలుకావాలంటే ప్రస్తుత పరిస్థితులలో ప్రజలంతా టిడిపిని అధికారంలోకి తీసుకు రావాలని కావలి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పిలుపునిచ్చారు. మండల కేంద్ర మైన బోగోలులో బుధవారం స్వర్గీయ ఎన్టీఆర్ 27వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజమే దేవాలయం పేద ప్రజలే దేవుళ్లు అని చెప్పడమే కాకుండా ఆచరించిన మహోన్నతమైన నేత ఎన్టీ ఆర్ అన్నారు. ఆయన యుగపురుషుడు అని కొనియాడారు. యావత్తు ప్రపంచానికి తెలుగు జాతి ఖ్యాతిని చాటిచెప్పారన్నారు. ఎన్టీఆర్‌ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అంతకుముందు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం నిరుపేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు యం.నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సుధీర్‌బాబు, నేతలు కోడూరు వెంకటే శ్వ రరెడ్డి. అన్నంగి ఆదిశేషయ్య, పొట్టెళ్ళ హరిబాబు, పుట్టా సుబ్బారావు, ఇందుపూరు తిరుపతిరెడ్డి, దొడ్ల అంజ య్యలతో పాటు ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల ఆరాధ్య దైవం స్వర్గీయ ఎన్టీఆర్

**కావలి రూరల్, జనవరి 18 ప్రభాతవార్త** తెలుగు ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన తెలుగు ప్రజల ఆరాధ్య దైవం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కావలి పట్టణ 31వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ మంచాల ప్రసాద్ తెలిపారు. నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక వైకుంఠపురంలోని పెద్దపవని రోడ్డులో వున్న ఎన్టీఆర్ విగ్రహానికి మంచాల ప్రసాద్ ఆధ్వర్యంలో భారీ గజమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంచాల ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించి 9 నెలల్లోనే అఖండ మెజార్టీతో అన్న ఎన్టీఆర్ అధికారం చేపట్టి పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేసా మన్నారు. 31వ వార్డు టిడిపి అధ్యక్షులు హరిబాబు, సీనియర్ నాయకులు బ్రహ్మయ్య, శోభన్,వెంకటే శ్వ ర్లు,భాస్కర్, వెంగయ్య, మాల్యాద్రి, సుబ్బారావు,సుధాకర్,శివ, సాంబయ్య, నాగేశ్వరరావు, చంద్ర, కొండప నాయుడు, రమేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదవాడి కనీస అవసరాలు గుర్తించిన నేత ఎన్టీఆర్

**కోవూరు, జనవరి 18 ప్రభాతవార్త :** దేశంలోనే పేదవానికి పక్కాగృహాలు నిర్మించి రేషన్ కార్డులు, పెన్షన్లు ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఆ మహనీయుని వర్ధంతి సంద ర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడమే కాకుండా గంగవరం అన్నదానం కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతికి భాషకు గుర్తింపు తెచ్చి తెలు గు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. పేదవాడికి కనీస అవసరాలైన గూడు, గుడ్డ, బట్ట, సమకూర్చాలనే ఆలోచన చేసి ముఖ్యమంత్రి అయిన తర్వాత, రెండు రూ పాయలకే కిలో బియ్యం, పక్కా గృహాలు , జనతా వస్త్రాలు ప్రవేశపెట్టి దేశంలోనే సంక్షేమ పథకాలకు రూప కల్పన చేసిన మొదటి ముఖ్యమంత్రి ఆయనే అన్నారు. తెలుగువారికి ఎనలేని గుర్తింపు తెచ్చిన మహా నీయు డు అనే అని ఈ సందర్భంగా కొనియాడారు. నేతలు శివకుమార్, రవికుమార్, విజయ్‌బాబు, జనార్ధ న్, శ్రీనివాసులు, సత్యనారాయణరెడ్డి, , విజయ్, గోపాల్, అశోక్, సూర్య, తదితరులు ఉన్నారు.

## ఆంధ్రుల ఆరాధ్యదైవం ఎన్‌టిఆర్



**ఇందుకూరుపేట జనవరి 18 ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలం కొత్తూరులో దివంగతనేత ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పాల్గొని నివాళులర్పించారు.ఈ కార్యక్రమం ఆర్ వీరేంద్రచౌదరి అద్యక్షతన ఈకార ్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతు ఆంధ్రుల ఆరాధ్యదైవం నటరత్న పద్మశ్రీ నందమూరి తారకరామారావు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పౌరాణిక,సాంఘిక చిత్రాలలో తన నటన ద్వారా విశ్వవిఖ్యాతిగాంచిన మహోన్నత వ్యక్తి ఎన్‌టిఆర్ అని అన్నారు.ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం కొనసాగిన వ్యక్తి అని అన్నా రు.తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలు ప్రపంచ నలుమూలల చాటిచెప్పిన మహన్నత నాయకుడు ఎన్‌టిఆర్ అని ఆ యన ప్రశంసించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.టిడిపి నాయకులుపి ,చెంచుకి షోర్‌యాదవ్,రంగారావు, మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పొదలకూరులో ఎన్‌టిఆర్‌కి ఘన నివాళి



**పొదలకూరు జనవరి 18 ప్రభాతవార్త** టిడిపి వ్యవస్థాపకులు దివంగతనేత ఎన్‌టిఆర్ 27 వ వర్ధంతి సందర్భంగా పొదలకూరు పట్టణంలోనిపంచాయితీ బస్టాండ్‌లో ఎన్‌టిఆర్ చిత్రపటాని పూలమాలలు వేసి పొ దలకూరు మండల టిడిపి అద్యక్షులు తలచిరు మస్తాన్‌బాబు ఆద్వర్యంలో మండనాయకులు ఘన నివా ళుల ర్పించారు. ఈ సందర్భంగా తలచిరు మస్తాన్‌బాబు మాట్లాడుతు మహానటుడుగా ప్రజానాయకుడుగా ఒకే జీవితంలో రెండు చరిత్రలు సృష్టించిన యుగపురుషుడు ఎన్‌టిఆర్ అని ఆయన కొనియాడారు. పట్టణంలోని టిడిపికి చెందిన ప్రముఖ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. ఇందులో ఆర్యవైశ్యనాయకుడు అమర్తలూరు చెంచయ్య మాట్లాడుతు ఎన్‌టిఆర్ వంటి ఘనకీర్తి పొందిన వ్యక్తులు తరచుగా భూమిమీద అప్పుడప్పుడు ఉద్భ విస్తుంటారని,అధికారణ జన్మఅని ఎన్‌టిఆర్ ఘన కీర్తిని కొనియాడారు. ఆర్యవైశ్యనాయకులు పొట్టి సుదా కర్,పిన్నెల ప్రభాకర్, ఆకూలూరు విజయ్,మణిస్వామిలతోపాటు పొదలకూరు టిడిపి సీనియర్‌నాయకులు బక్కయ్యనాయుడు,పులిపాటి వెంకటరత్నం నాయుడు, కోడూరు బాస్కర్‌రెడ్డి,బోగోలు బాస్కర్‌రెడ్డి,కలగట్ల సందీప్,టిడిపి మైనార్టీనాయకుడు జమీర్‌బాషా,వెంపులూరు అరుణా,నవీన్,ఆదాల మురళీ,కొంగి వెంక టరమణయ్య,నాయకులు,కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.వృద్దులకు ,వైద్యశాలలో రోగులకు పాలు పండ్లు బ్రెడ్లు పంపీణి చేశారు.

## అల్లూరులో ఎన్టీఆర్ వర్ధంతి



**అల్లూరు, జనవరి 18 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నంద మూరి తారక రామారావు 27వ వర్ధంతి కార్యక్ర మాన్ని బుధవారం అల్లూరు పాతబస్టాండ్ సెంట ర్‌లో టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకుడు బీద గిరిధర్ ఆధ్వ ర్యంలో ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్ర భుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు ఎన్టీఆర్ చేసిన సేవలను టిడిపి నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు, తిరుపతి పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు బుర్లా కృష్ణారెడ్డి, రామిశెట్టి కృష్ణచైతన్య, అలగర రమణయ్య, నీలపరెడ్డి హరీష్‌రెడ్డి, పొనకా అశోక్‌రెడ్డి, దయాకర్, జగన్మోహన్‌రావు, చెంతాటి రాజశేఖర్‌బాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మర్రిపాడులో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం



**మర్రిపాడు, జనవరి18ప్రభాతవార్త:** మర్రిపాడు ప్రభు త్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆసు పత్రి అభివృద్ధికమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఆసుపత్రి అభివృద్ధికమిటీ ఛైర్మెన్, మర్రిపాడు మండలాధ్యక్షురాలు గంగవరపు లక్ష్మీశ్రీ నివాసులునాయుడు అధ్యక్షతన జరిగిన ఈస మా వేశంలో ఆసుపత్రి అభివృద్ధిపై సమీక్ష నిర్వహిం చా రు. హాస్పెటల్‌కు వచ్చే రోగులకు ఉన సమస్యలపై చర్చించారు. హాస్పెటల్లో పెండింగ్‌లో ఉన్న సమ స్యల పరిష్కారం చేయాలని కోరారు. ఈసందర్భం గా కమిటీ సభ్యులైన ఎంపిడిఓ, స్థానిక వైద్యాధికారితో కలిసి వార్డు రూములను పరిశీలించారు. రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎంపిపి లక్ష్మీశ్రీనివాసులునా యు డు, వైసిపి మాజీ మండల కన్వీ నర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, చిలకపాడు సర్పంచ్ సిద్ధంరెడ్డి రమామోహన్‌రెడ్డిని స్థానిక వైద్యులు, హాస్పెటల్ సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో ఆసుపత్రి అభివృద్ధికమిటీ సభ్యులు , ఎంపిడిఓ పరిమి నాగమణి, స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ కల్పన, చిలకపాడు సర్పంచ్ సిద్ధంరెడ్డి రమామోహన్‌రెడ్డి, వైసిపి మండల నాయకులు సిద్ధంరెడ్డి మోహ న్‌రెడ్డి, ఆసుపత్రి సూపర్‌వైజర్లు కొండారెడ్డి, సైదా, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితునికి ఆనం కైవళ్యమ్మ ఆర్థికసాయం

**ఆత్మకూరు, జనవరి18ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలోని 15వ వార్డులోని అల్లాభక్షు క్యాన్సర్‌కు గుర య్యాడు. రోజువారి కూలి చేసుకుంటేనే కుటుంబ పోషణ కష్టంగా ఉండే మైనార్టీ సోదరుడు అల్లాబక్షు కుటుంబం యజమాని క్యాన్సర్‌కి గురికావడంతో చికిత్సకోసం మందులు కొనలేని స్థితిలో ఉండడంతో సామా జిక మాధ్యమాల్లో చూసిన ఆనం కైవళ్యమ్మ ఆనం వివేకానందరెడ్డి ట్రస్ట్‌కి ఆర్థిక సహాయం చేయాలని సూ చించగా బుధవారం అల్లాబక్షు కుటుంబానికి 10వేల రూపాయలు సహాయం అందించారు. ఈసందర్భంగా ట్రస్ట్ చైర్మెన్ గంగినేని వాసు మాట్లాడుతూ 2017 నుండిఆత్మకూరు నియోజకవర్గంలో ఆనం వెంకటరమ ణమ్మ ట్రస్ట్‌తో , ఆనం వివేకానందరెడ్డి ట్రస్ట్‌తో ఎన్నో సేవా కార్యక్రమాల ద్వారా ఎంతో మందికి ఆర్థిక సాయం చేశామని, అవసరమైనప్పుడు తాము ఎప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. ఆత్మకూరు నియో జకవర్గంలో చేసే ప్రతి కార్యక్రమానికి తమకు దిశ, నిరే ఏదశాలు చేస్తూ ఆత్మకూఉ ప్రజలపై ఎనలేని అబి మానం , ఆప్యాయత చూపించే ఆనం కైవళ్యమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆనం వివేకా నందరెడ్డి ట్రస్ట్ చైర్మెన్ గంగినేని వాసు, అంగన్‌వాడాఈ కార్యకర్త రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు



**కందుకూరు, జనవరి18, ప్రభాతవార్త** కందుకూరు పట్ట ణంలో ఘనంగా 27వ ఎన్‌టిఆర్ వర్ధంతిని కందుకూరు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వెంగ మాంబ ఫంక్షన్ హాల్లో ఘనంగా ని ర్వహించారు.ముందుగా ఇంటూరి నాగేశ్వరరావు ఎన్‌టి ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించా రు.అనంతరం ఆయన తెలుగుదేశం పార్టీ అభిమాను లు ,కార్యకర్తలతో కలిసి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీకోసం ఎంతో శ్రమించారని,దానిఫలితమే ఈ రోజు తెలుగుదేశం పార్టీ నిలబడిందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ రాష్ట్రకార్య నిర్వాహక కార్యదర్శి దివి శివరాం,తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్,నియోజకవర్గ పరిశీలకులు ప్రసన్న కుమారి,పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావుతోపాటు పలువురు తెలుగుదేశంపార్టీకార్యకర్తలు,నాయకులు,అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## తెలుగుజాతి కీర్తించదగ్గ వ్యక్తి ఎన్టీఆర్



**నెల్లూరు జనవరి 18, ప్రభాత వార్త–వైద్యం** తెలుగు ప్రజలు కీర్తిం చదగ్గ మహోన్నతవ్యక్తి ఎన్టీఆర్ అని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి, ఎన్టీఆర్ ఆలిండియా అధ్యక్షుడు తాళ్ళపాక.రమేష్‌రెడ్డి, మాజీ ము న్సిపల్ చైర్‌పర్సన్ అనూరాధ అన్నారు. నందమూ రి.తార కరామారావు 27వ వర్ధంతిని పురస్కరిం చుకుని రమే ష్‌రెడ్డి, అనూరాధల ఆధ్వర్యంలో నగరంలోని నర్తకి సెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని సర్వాంగ సుంద రంగా తీర్చిదిద్దారు. గజమాలలు వేసి వారు ఘనం గా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో ఏ పార్టీతో పొత్తు లేకుండా, రాజకీయాలు అంటే ఏమి తెలియని రామారావు పార్టీని స్థాపించి తిరుగులేని మెజార్టీతో గెలిపించి, పార్టీని ఏక ఛత్రాధిపత్యంగా ఏలిన నాయకుడు ఏవరైనా ఉన్నారంటే అది ఒక్క రామా రావుకే సాధ్యమైందని కొనియాడారు. మహిళలకు ఆస్తిలో సమానహక్కును ఇచ్చి వారి పాలిట దేవుడై య్యారన్నారు. నేటి పరిస్థితులు చూస్తుంటే రాష్ట్రంలో మ హిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. పేద బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అని, ఆయన లేనిలోటును నేడు చంద్రబాబు తీర్చుతున్నా డన్నారు. మహిళలకు రక్షణ ఉండాలంటే మరలా టీడీపీ అధికా రంలోకి రావాలనివారు కోరారు. ఈ కార్యక్ర మంలో నాయకులు పిట్టి.సత్యనాగేశ్వరరావు, దొడ్డపనేని.రాజానాయుడు, మామిడాల.మధు, ఖాదర్‌బాషా, గోడ.పద్మ, పనబాక.భూలక్ష్మి, సుశీలమ్మ, గుత్తా అన్నపూర్ణ, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## కారణజన్ముడు స్వర్గీయ ఎన్టీఆర్



**కావలి రూరల్, జనవరి 18 ప్రభాతవార్త** కారణజన్ముడు, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు కొనియాడారు. కావలిలోని డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల హాస్పిటల్‌లో డాక్టర్ నాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బుధవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్‌నాయుడు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి 9 నెలలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి చరిత్ర సృష్టించారన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అన్న నినాదంతో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజల మనస్సుల్లో దేవుడు అయిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. కర్నూలు జిల్లా నుండి ఒక ప్రభుత్వ వైద్యుడుగా కావలికి వచ్చిన నన్ను 1987 సంవత్సరంలో జరిగిన మున్సిపల్ ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయించి గెలిపించిన బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అన్నారు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఆయన చేసిన సేవలు మరవలేనివన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షేక్ మస్తాన్, విశ్రాంత వసతి గృహ సంక్షేమాధికారి షేక్ ఖాదర్‌బాషా, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, నాగేంద్ర, సయ్యద్ ఘనీబాషా, రవి, నారాయణ, వైద్యశాల పిఆర్వో అక్కిలిగుంట ఆనంద్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్డీవోచే లేఅవుట్ల తనిఖీ



**బిట్రగుంట, జనవరి 18 ప్రభాతవార్త** బోగోలు మండలంలో కొండబిట్రగుంట, కడనూతల గ్రామాలలోని జగనన్న లేఅవుట్లను బుధవారం కావలి ఆర్డీవో శీనానాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉగాది నాటికి పక్కా గృహాల నిర్మాణాలన్ని పూర్తి చేసి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. అదే విధంగా లబ్ధిదారులు కూడా దగ్గరుండి ఇంటి నిర్మాణం పూర్తయేలా చూడాలని సూచించారు. ఆర్డీవో వెంట హౌసింగ్ డిఇ రంగవరప్రసాద్, ఎపిడి మృదుల, ఎంపిడివో ఆర్.గోవిందరావు, తహశీల్దార్ లక్ష్మీనారాయణ, హౌసింగ్ ఎఇ వెంకటయ్య, అన్ని శాఖల అధికారులు వున్నారు.

## రైలు క్రింద పడి యువకుడు ఆత్మహత్య

**బిట్రగుంట, జనవరి 18 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని నెల్లూరు-పడుగుపాడు రైల్వే స్టేషన్ల మధ్య కి.మీ.176/32-34 పోస్టుల మధ్య దిగువ లైన్‌లో వెళ్తున్న నారాయణ ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి గుర్తు తెలియని యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్లు జిఆర్‌పి ఎస్ఐ అరుణకుమారి తెలిపారు. 25 నుండి 30 సంవత్సరాల వయసు కలిగి వుంటాడని,రెడ్‌కలర్ ఫుల్‌హ్యాండ్ షర్ట్, బ్లూకలర్ జీన్స్ ఫ్యాంట్ ధరించి వున్నాడని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

## బుచ్చి సర్కిల్ ఇనస్పెక్టర్‌గా జి.రామారావు

**బుచ్చి జనవరి 18 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం సిఐగా జి.రామారావు బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ సి.ఐగా ఉన్న కోటేశ్వరరావు బదలీ అయ్యారు.గతంలో సిఐగా పనిచే సిన చిట్టం కోటేశ్వరరావు సమర్ధవంతగా పనిచేసి మంచి అధికారిగా ఆయన పేరు తెచ్చుకున్నారు.నూతనంగా బాధ్యతలుగా స్వీకరించిన సి.ఐ రామారావు మాట్లాడుతు సర్కిల్ పరిధిలో ఉన్న మండలాల పరిధిలో శాంతిభద్రతలు కాపాడేందుకు జిల్లా ఉన్నతాధికారుల సూచనలు మేరకు విధినిర్వహణ చేస్తానని అన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాల్ని కాపాడాలి



**బిట్రగుంట, జనవరి 18 ప్రభాతవార్త** తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాల్ని గౌరవించి కాపాడాలని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బోగోలు దళితవాడలో జరిగిన సంక్రాంతి పోటీల ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. దళితవాడలో సంక్రాంతి ఉట్టి పడేలా క్రీడలు నిర్వహించడం, రంగవల్లులు తీర్చిదిద్దడం తనకెంతో ఆకర్షించాయన్నారు.గతంలో జరిగిన శాసనసభ ఎన్నికలలో ఈ ప్రాంత ప్రజలు అండగా వుండి రెండు సార్లు గెలిపించారని మరోమారు మీ అందరి ఆశీస్సులతో గెలుపొందేందుకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.త్వరలో ఈ ప్రాంత ప్రజలకు ఓ శుభవార్త కూడా తెలియజేస్తానని ఆయన పేర్కొన్నారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, మండల పార్టీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, యువత అధ్యక్షులు మేకల శ్రీనివాసులు, పార్టీ సీనియర్ నేత టి.పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి , సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**కోవూరు, జనవరి 18ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో ఉన్నా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించారని ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం పంచాయతీలో బుధవారం నుడా సాధారణ నిధులు 50 లక్షల వ్యయంతో నిర్మించిన సైడు కాలువలను ఆయన ప్రారంభించారు. అదేవిధంగా నాడు-నేడు ఫేస్-1 కింద పోతిరెడ్డిపాలెం పంచాయతీ గుంటకట్ట గ్రామంలో 24 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన మౌలిక వసతులను ఆయన ప్రారంభోత్సవం చేశారు. దీంతో పాటు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య తన నిధులు 15 లక్షలు విడుదల చేయగా వాటితో గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు డి. నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, కోవూరు మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, హైటెక్ ఫార్మా అధినేత రమణారెడ్డి, సర్పంచ్ శ్రీవాణి, వైసీపీ నేతలు జి. మల్లికార్జున్‌రావు, వి. మధుసూదన్‌రావు, జానా గౌడ్, శివకుమార్‌రెడ్డి, నాగరాజు, తదితరులు ఉన్నారు.

## పిచ్చోడు పవన్ కళ్యాణ్ మాటలు వినే పరిస్థితిలో ప్రజలు లేరు



**కోవూరు, జనవరి 18ప్రభాతవార్త :** సూట్‌కేసులకు అమ్ముడుబోయే జనసేన నేత పవన్ కళ్యాణ్ ఎన్ని సీట్లకు పోటీ చేస్తాడో కూడా తెలియని అయోమయం పరిస్థితిలో ఆ పిచ్చోడు ఉన్నాడని, మతి భ్రమించిన చంద్రబాబు నాయుడు దగ్గర డబ్బులు తీసుకుని సభలు పెట్టి ప్రభుత్వాన్ని , నాయకులను విమర్శించడం తప్ప వేరే పని లేదని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఆయనపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం పోతిరెడ్డిపాలెంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా వేరే ఎవరికి ఛాన్స్ ఇచ్చే పరిస్థితే లేదని , ఇటువంటి నేపథ్యంలో పవన్ కళ్యాణ్ ఆయన ఇంటికి వెళ్లి సాష్టాంగ నమస్కారం చేసి ఆయన ఇచ్చే 30 స్టీ కోసం అమ్ముడుపోయే ఆయన జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించే స్థాయి లేదన్నారు. ఈ జన్మలో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కాలేడని జోస్యం చెప్పారు. 175 సీట్లలో జనసేన పోటీ చేస్తారా.. ముందు ఆ విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని హితవు చెప్పారు. చంద్రబాబె బ్రతికి ఉన్నంత వరకు ముఖ్యమంత్రి పోస్టును వేరే ఎవరికీ ఇవ్వడని ఘాటుగా పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజానీకం ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి పేరును నిర్ణయించారని పేర్కొన్నారు. పగటి వేషగాళ్లుగా వస్తున్న చంద్రబాబును, పవన్‌కళ్యాణ్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ప్రజల ఆశీర్వాదం జగన్‌మోహన్‌రెడ్డిపై మెండుగా ఉందన్నారు. డబ్బులిచ్చి ప్రజలను సభలకు తెచ్చుకోవడం , ప్రభుత్వాన్ని , మంత్రులను తిట్టడమే తప్ప పవన్ కళ్యాణ్‌కు వేరే పని లేదన్నారు. పవన్ కళ్యాణ్ తండ్రి వెంకట్రావు, సోదరుడు చిరంజీవి ఎంతో మంచి వారని, పవన్ కళ్యాణ్ పుట్టడమే ఒక పిచ్చోడుగా పుట్టాడని పేర్కొన్నారు. మూడు నెలల పాటు హైదరాబాద్‌లో ఉండి ఆ తర్వాత రాష్ట్రానికి వచ్చి ప్రభుత్వంపై తమ పార్టీ ఉనికి కాపాడుకోవడానికే విమర్శలు చేస్తున్నారే తప్ప ప్రజలపై ప్రేమ ఉండి కాదన్నారు. పవన్‌కళ్యాణ్ ఎన్ని జిమిక్కులు చేసినా రాష్ట్ర ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. రానున్న ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు భూస్థాపితం కావడమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు డి. నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, కోవూరు మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## వైభవంగా ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట



**కోవూరు, జనవరి 18ప్రభాతవార్త :** కోవూరు మండలం వేగూరు పంచాయతీ పరిధిలోని సీతారామపురం గ్రామంలో బుధవారం శ్రీ ఆంజనేయస్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక హోమాలను ఏర్పాటు చేసి రుత్వికుల పర్యవేక్షణలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతంలో సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి కటౌట్‌లను విద్యుత్ బల్బులతో అందంగా ఏర్పాటు చేశారు. ఈ ప్రతిష్ట కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ రాధాకృష్ణారెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ స్థాయిలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ టి. పార్వతి, జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల సచివాలయాల కన్వీనర్ కె. ప్రసాద్, యువజన విభాగం అధ్యక్షులు ఎం. చిరంజీవి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కె. మల్లికార్జున, గ్రామస్తులు ఉన్నారు.

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి



**కోవూరు, జనవరి 18ప్రభాతవార్త :** రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వారికి రుణాలు అందించేలా ప్రత్యేక దృష్టి సారించారని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. స్థానిక పోతిరెడ్డిపాలెం గ్రామంలో పొదుపు గ్రూపుకు శ్రీనిధి ద్వారా మంజూరైన 9 లక్షల చెక్కును వారికి పంపిణీ చేశారు. స్వయం ఉపాధి రంగాలపై దృష్టి సారించి వారి ఆర్థికాభివృద్ధిని పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు డి. నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వాసుపత్రికి వైద్య పరికరాలు బహుకరణ



**అల్లూరు, జనవరి 18 ప్రభాతవార్త** అల్లూరు ప్రభుత్వాసుపత్రికి అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హెమటాలజీ ఎనలైజర్ బ హుకరణ కార్యక్రమంలో బుధవారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కు మార్‌రె డ్డిపాల్గొని ఈ వైద్య పరికరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా రెండు లక్షల 50 వేల రూపాయల విలువైన హెమటాలజీ ఎనలై జర్‌ని ప్రభు త్వాసుపత్రికి బహుకరించడం సంతోషంగా వుందని ట్రస్ట్ మేనేజ్‌మెంట్ వారైన కృష్ణ కుమార్, సంధ్యా కృష్ణలను అభినందించారు.ఈ వైద్య పరికరం ద్వారా రోగుల నుండి సేకరించిన శాంపిల్ రక్తం నుండి ప్లేట్‌లె ట్ కౌంట్, డెంగ్యూ, అన్ని జ్వరాలకు, ఇన్‌ఫెక్షన్, కొన్ని రకాల క్యాన్సర్లకు, అలర్జీలకు ఒకేసారి కొన్ని నిమి షాలలో ఫలితాలు పొందవచ్చునన్నారు. రక్తపరీక్షలకు సుదూర ప్రాంతాలకు వెళ్ళకుండా అల్లూరు ప్రభుత్వా సుపత్రిలోనే చేయించుకోవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో అల్లూరు తహశీల్దార్ శ్రీరామకృష్ణ, కమిషనర్ పణికుమార్, ఎంపిడివో శ్రీదేవి, ఇవోపిఆర్‌డి పెంచల వీరేంద్ర, ప్రభుత్వాసుపత్రి ప్రధాన వైద్యులు కట్టా వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు సామంతుల సురేష్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, దైవాదీనం, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, పెనుబోలు సుధీర్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



**కందుకూరు,జనవరి18,ప్రభాతవార్త** జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల బ్యానర్‌ను బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు వాహన చోదకులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.వేగంకన్నా ప్రాణం మిన్న అని ఆయన సూచించారు.కారులో ప్రయాణించే వారు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాల న్నారు.ఈ సందర్భంగా మోటార్ వాహనాల తనిఖీ అధికారి షేక్.మహ్మద్ రఫీ మాట్లాడుతూ 24వ తేదీ వరకు వారోత్సవాలు జరుగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది మసూద్,రూరల్ ఎస్సై శివనాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు మానుగుంట మహీధర్‌రెడ్డి



**కందుకూరు, జనవరి18, ప్రభాతవార్త** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నాడు కందుకూరు మండలం జి.మేకపాడు పరిధిలోజరిగింది.ఈ కార్యక్రమంలో మానుగుంట మహీధర్‌రెడ్డికి మహిళలు ఘనస్వాగతం పలికారు.అనంతరం ఆయనగడపగడపకు తిరిగి జగనన్న నవరత్నాల గురించి ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.మూడేళ్లలో ప్రతి కుటుంబానికి జరిగిన లబ్ధిగురించి ప్రజల వద్ద నుంచి వివరాలు సేకరించి వారికి అవగాహన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు,మండలస్థాయి అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాలను సాధిస్తాం



**నెల్లూరు జనవరి 18, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుప్రజల ఆరాధ్యదైవం, దైవాంశసంభూతుడు, విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ నందమూరి.తారకరామారావు ఆశయాలను సాధిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర పేర్కొన్నారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో రామారావు 27వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి రవిచంద్ర పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నటుడు, రాజకీయనాయకుడు, బడుగు, బలహీన వర్గాలకి ఆరాధ్య దైవంగా, రాష్ట్ర, దేశ, ప్రపంచ రాజకీయాల్లో పేదల అభ్యున్నతికి సమూల మార్పును తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తన్నారు. 1982లో పేద వర్గాల వారి ఆశయాల కోసం పీడిత బలహీన వర్గాల ప్రజలకోసం టీడీపీని స్థాపించారన్నారు. చివరి శ్వాస విడిచే వరకు ఆయన ప్రజాసేవలోనే తరించారన్నారు. సమాజంలో ఎటువంటి గౌరవం, భాగస్వామ్యం లేని వ్యక్తి రాజకీయాల్లోకి వచ్చారన్నారు. ఆంధ్రుల ఖ్యాతిని నలుదిశల చాటిన మహానుభావుడన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం సంక్షోభంలో చిక్కుకుందని, టీడీపీ పాలనతో మరలా రాష్ట్రంలో పాత రోజులు రావాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఓ వైపు చంద్రబాబునాయుడు పోరాటం చేస్తుంటే మరోవైపు ఎన్టీఆర్ మనవడిగా టీడీపీ యువనేతగా లోకేష్ కృషి చేస్తున్నారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించేందుకు, భవిష్యత్తు తరాలను కాపాడుకునేందుకు లోకేష్ జనవరి 27న యువగళం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. నందమూరి అభిమానులు, టీడీపీ కుటుంబసభ్యులందరూ ప్రజలందరికి గళం కలపాలన్నారు. ఈ రోజు రాష్ట్రంలోనే కాదు, దేశం, ప్రపంచవ్యాప్తంగి ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డి, అమృల్లా, కప్పిర.రేవతి, సిరాజ్, గంగాధర్, కప్పిర.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ చీకట్లను చీల్చిన సూర్యుడు ఎన్టీఆర్



**నెల్లూరు జనవరి 18, ప్రభాతవార్త-వైద్యం** ప్రపంచచరిత్రలో రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన ఆ యన చీకట్లను తొలగించిన సూర్యుడు నంద మూరి.తారకరామారావని తెలుగుదేశం పార్టీ నగ ర ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి సతీమణి కోటంరెడ్డి.సంధ్యా పేర్కొన్నారు. బుధవారం ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆమెనగరంలోని నిర్వహించిన పలు కార్యక్రమాల్లో పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంధ్యా మా ట్లాడుతూ తెలుగుజాతికి గుర్తింపు తీసుకొచ్చిన మహనీయులు ఎన్టీఆర్‌ని కొనియాడారు. ఆంధ్రుల ఆత్మగౌరవానికి ఎన్టీఆర్ ప్రతీకన్నారు. ఆయన ఆశయాలను సాధించాలంటే టీడీపీ మరలా అధికారంలోకి రావాలని అన్నారు. కాంగ్రెస్ దుష్టపాలనకు ఎన్టీఆర్ చరమగీతం పాడితే, వైసీపీ అరాచకపాలనకు చంద్రబాబు చరమగీతం పాడే రోజు దగ్గరలోనే ఉందన్నారు. అనంతరం మూలాపేటలోని అలంకార్ సెంటర్‌లో అన్నంగి.ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమాల్లో అబ్దుల్‌అజీజ్, సంధ్యలు పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు.పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కావలి విట్స్ కళాశాల స్ట్రాంగ్ రూమ్‌ల్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ



**కావలి,జనవరి 18 ప్రభాతవార్త** కావలి విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలోని స్ట్రాంగ్ రూముల్ని నెల్లూరు జిల్లా ఎస్పీ విజయరావు బుధవారం పరిశీలించారు. ఈ నెల 22వ తేది జరగనున్న ఎపిఎస్ఎల్‌పిఆర్‌బి కానిస్టేబుల్ నియామక ప్రిలిమనరీ పరీక్షా పత్రాలు భద్రపరిచేందుకు కావలి విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌ల్ని జిల్లా ఎస్పీ పరిశీలించారు. సిసి కెమెరాల ఏర్పాటు, వాటి పనితీరును కూడా తనిఖీ చేశారు. ఈ కళాశాల చుట్టుపక్కల ఏర్పాటు చేసిన భద్రతను కూడా ఆయన స్వయంగా పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌ల్ని పరిశీలించిన అనంతరం కోఆర్డినేటర్, పోలీస్ అధికారులకు భద్రతకు సంబంధించిన పలు సూచనలు అందజేశారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఆర్మ్డ్ గార్డులను ఏర్పాటు చేసి అప్రమత్తంగా వుండి విధులు నిర్వహించేలా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. జిల్లా ఎస్పీ వెంట అడిషినల్ ఎస్పీ హిమవతి, కావలి డిఎస్పీ వెంకట రమణ,వన్ టౌన్ సిఐ శ్రీనివా సులు, పోలీస్ అధి కారులు పాల్గొ న్నారు.

వార్త
రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రికనందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు నగరంలో... సంతపేట, దర్గామిట్ట, బారకాసు, కలక్టరేట్, నెల్లూరు రూరల్,నెల్లూరు క్రైమ్ విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, ఎ.కె.నగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, నెల్లూరు.
ఫోన్: 7675867756, 9347112031